క్లుప్తంగా

ఎరువులను ఎమ్మార్పీకి విక్రయించాలి

మిర్యాలగూడ : ఫర్టిలైజర్ దుకాణాదారులు రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి నిల్వలను పరిశీలించి ఆయన మాట్లాడారు. రైతులకు దుకాణాదారులు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని లేనట్లయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఓ సైదానాయక్, ఏఈఓ షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దత్త జయంతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రైల్వే కాలనీలోని శ్రీసాయి దత్త ఆశ్రమంలో శనివారం శ్రీదత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలోని దత్తాత్రేయుడి, నాగసాయి విగ్రహాలకు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రతాప్, కార్యదర్శి నరేందర్, తదితరులున్నారు. పట్టణంలోని రెడ్డికాలనీ 20వ వార్డులోని పులిమేడు ఆశ్రమంలో శనివారం శ్రీసాయిదత్తా జయంతిని పులిమేడు ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి మహాపూజను హనుమమన్‌పేట కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యాంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జానకిరాం రెడ్డి, శ్రీనివాస్, ఎస్. ఆదిరెడ్డి, శ్రీనివాస్‌రావు, కిశోర్‌రెడ్డి, రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారినా ప్రజల బతుకులు మారలే

చింతపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రజల బతుకులు మారలేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్, బీసీ జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, రావర్తి సతీష్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



బస్టాండ్‌లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అనిల్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నిరుపేద వృద్ధులకు శనివారం నెహమ్య ఫౌండేషన్ చైర్మన్ బండారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ ఫౌండేషన్ ద్వారా 12ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె జోసఫ్, కృష్ణరాజు, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం దామరచర్ల మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్లు వస్తాయని పేదలు ఆశతో ఉన్నారని, మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇండ్లను ఇస్తామని ప్రభుత్వం చెప్పడంతో అధికారులు ఇళ్ల దగ్గరకు ఎప్పుడు వస్తారోనని పేదలు ఎదురుచూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రనాయక్, కోటిరెడ్డి, దయానంద్, ఖాజా మోహిద్దీన్, సుబాని, వెంకట్‌రెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తిని సాంబయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, వెంకన్న, నరేష్, నాగిరెడ్డి, కోటేష్, లింగయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

హాలియా : పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన ఎన్‌సీఎం ఫౌండేషన్ చైర్మన్, నల్లగొండ జిల్లా కేంద్రం డీఈఈ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో 200మంది అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డీఈఈ ఆంజనేయులు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎం ఫౌండేషన్ సభ్యులు చిట్టిమల్ల శివ, నల్లగొండ అనిల్, లోకసాని పాండు, బండి కిరణ్, బండి హరి, గురుస్వాములు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో నూతన డైట్ మెనూ ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యేలు, అధికారులు



దేవరకొండ : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : మైనార్టీ గురుకులంలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దేవరకొండ : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థి సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి బీసీ గురుకుల బాలుర పాఠశాల, పెంచికల్‌పహాడ్ బాలికల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సీఓ బలరాంనాయక్, ఆర్డీఓ రమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ జమునామాధవరెడ్డి, యూనూస్, శ్రీలక్ష్మీ, విజయేందర్ రెడ్డి, సిరాజ్‌ఖాన్, తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

కొండమల్లేపల్లి : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం గేటు వద్ద ఉన్న ట్రైబల్ గురుకుల(బాలికల) పాఠశాలను ఆయన పరిశీలించి నూతన మెనూను ఆవిష్కరించి మాట్లాడారు. అంతకుముందు గురుకుల హాస్టల్‌లో భోజనం సరిగా ఉందా, బోధనలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా విద్యార్థులు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే బోర్‌వెల్ వాహనాన్ని పిలిపించినందుకు వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, వేమన్‌రెడ్డి, యూనూస్, రాంసింగ్, ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మీ, విజయేందర్‌రెడ్డి, నటరాజు, ఆర్‌సీఓ బాల్‌రాంనాయక్, ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ బాలరాజు, ఆర్ డబ్ల్యూఎస్ఏఈ లింగం, నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

మిర్యాలగూడ : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భోజన మెనూను శనివారం పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్స్ విషయంలో ఎలాంటి అవసరాలు ఉన్నా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను మిర్యాలగూడలోని బీసీ బాలురు గురుకుల పాఠశాలలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెన్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, వన్ టౌన్ ఎస్ఐ సుధీర్‌కుమార్, ఏఈఓ సైదులునాయక్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలను, పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను ఆయన సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

రుచికరమైన భోజనం అందించడమే లక్ష్యం

హాలియా : సంక్షేమశాఖల వసతి గృహాల్లో నివాసం ఉండే విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. పెంచిన డైట్ ఛార్జీల ఆధారంగా శనివారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలోని హాస్టళ్లలో నూతన మెనూ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా హాలియా పట్టణంలో మహాత్మా జ్యోతిబాఫూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల్లో కామన్ డైట్ ప్రోగ్రాంను మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమానరేందర్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీడీ రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు, ఎస్ఐ సతీష్‌రెడ్డి, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ఆర్ఐ అశోక్‌రెడ్డి, మేనేజర్ ఎంఏ రషీద్, ప్రిన్స్‌పాల్ భవాని ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

త్రిపురారం : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు మండలంలోని వేంపాడు వద్ద బీసీ బాలుర గురుకుల పాఠశాలలో కామన్ డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 29న చలకుర్తిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రాజశేఖర్, ప్రిన్సిపాల్ ఉషారాణి, బీసీ గురుకుల రీజనల్ కోఆర్డీనేటర్ స్వప్న, తహసీల్దార్ కృష్ణయ్య, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దశరథ, రేణుఖ, శంకర్, ప్రకాశ్, బొజ్జ పాండు, శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. పలు హాస్టళ్లల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎంపీడీఓ విజయకుయారి, ఎంఈఓ రవినాయక్, హెచ్ఎం భారతీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : గిరిజన గురుకలంలో నూతన మెనూ చార్ట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



త్రిపురారం : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

40శాతం పెంచిన ఘనత కాంగ్రెస్‌దే

పెద్దవూర: అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలను 40శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల విద్యాలయంలో నూతన మెనూ ఆవిష్కరణ, సహపంక్తి భోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ సరోజ, ఎంఈఓ తరి రాములు, ప్రిన్సిపాల్ మంగ్తానాయక్, హెచ్ఎం బాలోజీనాయక్, వార్డెన్‌లు కొల్లు బాలకృష్ణ, సుధాకర్, అహల్య తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలు, విద్యాలయాల్లో రుచికరమైన భోజనాన్ని అందిస్తుందని మండల స్పెషల్ అధికారి దస్రు నాయక్, ఎంపీడీఓ మోహసిన్ బిన్ అమ్మద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో కొత్త డైట్ మెనూ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. వారి వెంట ఇన్‌చార్జ్ వార్డెన్ అశోక్ తదితరులు ఉన్నారు.

చందంపేట : నేరెడుగొమ్ము మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రత్యేక అధికారి జంగయ్య, అలాగే చందంపేట మండలంలోని పలు ఆశ్రమ పాఠశాలలను ప్రత్యేక అధికారి జాకోబ్‌లు సందర్శించి నూతన మెనూ చార్ట్‌లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ప్రవీణ్ శ్రీధర్, లక్ష్మి, ఎంఈఓలు రఘు, చందర్‌నాయక్, హెచ్ఎం లింగయ్య, అనసూయ, రమణమూర్తి, రాములు, విక్రమ్, రవికుమార్, అనిల్ పాల్గొన్నారు.

దిండి : ప్రభుత్వ హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని తహసీల్దార్ ఆంజనేయులు హాస్టల్ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ హాస్టల్(బాలికలు)ను తహసీల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని మౌలిక వసతులతో పాటు విద్యార్థినులకు వడ్డించేందుకు తయారు చేసిన భోజనాన్ని పరిశీలించి రోజు వారి మెనూను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ఆయన భోజనం చేశారు.



మిర్యాలగూడ : బీసీ బాలురు గురుకులంలో భోజనం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్



మిర్యాలగూడ : విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో భోజనం చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

గురుకులాల్లో నాణ్యమైన భోజనం

గుర్రంపోడు : గురుకులాల్లో విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించనున్నట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని పిట్టలగూడెం గ్రామంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో నూతన డైట్ మెనూను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం పెరిగిన ధరల అనుగుణంగా ప్రభుత్వం 40శాతం డైట్ చార్జీలు పెంచిందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూఖ్, ఏఎస్ రాజశేఖర్, డీటీలు ఫరీద్, దీపక్, ఆర్ఐ సీఎస్ సైదులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి జగదీశ్ ఉన్నారు.



చందంపేట : నిడమనూరులో మెనూ చార్ట్‌ను ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేక అధికారి జంగయ్య



డిండి : విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు



గుర్రంపోడు : పిట్టలగూడెం మైనార్టీ గురుకుల కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు



పెద్దవూర : గురుకుల విద్యాలయంలో మాట్లాడుతున్న కర్నాటి లింగారెడ్డి

మిర్యాలగూడలో గ్రూప్ -2కు 28 పరీక్ష కేంద్రాలు

మిర్యాలగూడ : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆది, సోమవారాల్లో నిర్వహించనున్న గ్రూప్–2 పరీక్షలకు మిర్యాలగూడ మండలం, పట్టణంలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ 7942 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలను నాలుగు రూట్లుగా విభజించామన్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పరీక్ష పత్రాల కోసం స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, అబ్జర్వర్లను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్–2 పరీక్షకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లుగా తహసీల్దార్లు వ్యవహరిస్తారన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

వాగ్దానాల అమలులో ప్రభుత్వం విఫలం

దేవరకొండ : ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ అన్నారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కరోజు అసెంబ్లీ సమావేశాలతో ముఖ్యమంత్రి,మంత్రులు రెస్ట్ తీసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో లాలునాయక్, నరేందర్‌రెడ్డి, సుధాకర్, సైదులు, ఆంజనేయులు, క్రాంతి పాల్గొన్నారు.

డీజిల్‌కి బదులు పెట్రోల్

- బంక్ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

దిండి : పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా డీజిల్‌కు బదులు పెట్రోలు పోయడంతో ఓ కారు రిపేర్‌కు గురైంది. దీంతో బాధితులు ఆ పెట్రోల్ బంక్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన శనివారం మ ండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన ఆర్.శివాజీ ఈనెల 12న అచ్చంపేట నుంచి తన కారులో హైదరాబాద్‌కు వెళ్లాడు. ఈ క్రమంతో మార్గమధ్యలోని డిండి మండల కేంద్రంలోని భవాని ఫిల్లింగ్ స్టేషన్(హెచ్‌పీ పెట్రోల్ బంక్)లో శివాజీ తన కారులో రూ. 2100 డీజిల్ పోయమని చెప్పడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది డీజిల్‌కి బదులు కారులో పెట్రోల్ పోశారు. దీనిని ఎవరూ గమనించకపోవడంతో కారు దాదాపు 20కిలో మీటర్ల దూరం వెళ్లగానే ఆగిపోయింది. దీంతో శివాజీ టోషన్ సాయంతో మెకానిక్ షెడ్డుకు తీసుకపోయి చూడగా కారులో డీజిల్‌కి బదులు పెట్రోల్ పోయడంతోనే కారు రిపేర్‌కు గురైందని తెలిసింది. ఈ ఘటనపై పెట్రోల్ బంక్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శివాజీ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

అధికారిని సస్పెండ్ చేయాలి

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థినిపై దాడికి పాల్పడిన సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని అనసూయను తక్షణమే సస్పెండ్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి అందుకు అనసూయను తక్షణమే సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

మెస్ చార్జీలు విడుదల చేయాలి

కొండమల్లేపల్లి : పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల, గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మెస్ చార్జీలు పెంచామని చెబుతున్న ప్రభుత్వం బకాయిలును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి తల్లి శాంతమ్మ శనివారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పెద్దిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంతమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్, చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, లింగారెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో గుండెపోటుతో మృతి చెందిన నాట్కో రిటైర్డ్ ఉద్యోగి శ్రీనివాసరావు మృతదేహాన్ని శనివారం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శించి, పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, తిరుమలగిరి సాగర్ మాజీ ఎంపీపీ భగవాన్‌నాయక్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం



మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న ఐదో అదపు న్యాయమూర్తి జి. వేణు



దేవరకొండ : లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అనిత

మిర్యాలగూడ టౌన్ : జాతీయ లోక్ అదాలత్ కేసుల సత్వర పరిష్కారానికి చక్కటి వేదిక లాంటిది అని, లోక్ అదాలత్ తీర్పే అంతిమ అని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.వేణు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు అవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అయనను మాట్లాడుతూ క్షణికావేశంలో వచ్చే సమస్యలను లోక్‌ఆదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని, రాజీనే రాజమార్గంగా ఉంటుందన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా ఆయా కోర్టుల్లో 118 కేసులు పరిష్కరించారు. కక్షిదారులకు లోక్‌అదాలత్ సందర్భంగా పులిహోర ప్యాకెట్లను పట్టణానికి చెందిన గౌరు వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి. సుజయ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎన్ సుమబాల, స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ పి.శ్రీదేవి, బార్ అసోసియేషన్ కార్యదర్శి సకినాల వేలాద్రి, జాతీయ లోక్ అదాలత్ సభ్యులు ఎస్ఆర్‌కె ప్రభాకర్, కె. రామకృష్ణ, ఎం. మల్లేష్, జె. శుష్మిత, కొంక వెంకన్న, కుమార్‌రెడ్డి, డి.మట్టయ్య, గంగాభవాని, డి.రాజశేఖర్, బి.జ్యోతిలతో పాటు ప్రభుత్వ న్యాయవాదులు దీపారాణి, సుధాకర్ ఉన్నారు.

రాజీయే రాజమార్గం

దేవరకొండ : రాజీయే రాజమార్గమని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.అనిత అన్నారు. శనివారం దేవరకొండ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో 7సివిల్ కేసులు, 49 ఎక్సైజ్, 178 అడ్మిషన్, 110 ఐపీసీ, 36 పీఎల్‌సీ, 212డిడి, 4వేల11 పెట్టీ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరీష్‌బాబు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చెన్నయ్య, ఏపీపీ సంతోష్‌కుమార్, ఏజీపీ రమాశంకర్, ఆంజనేయులు, షౌకత్‌అలీ, డీఎస్పీ గిరిబాబు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'అమృత్'తో 30ఏళ్ల వరకు నీటి సమస్య ఉండదు



హాలియా : వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : అమృత్ 2 పథకం కింద పనులు పూర్తయితే హాలియా మున్సిపాలిటీలో మరో 30 ఏళ్ల వరకు తాగునీటికి సమస్య ఉండదని సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామం ద్వారకాపురి కాలనీలో అమృత్ 2 పథకం కింద రూ. 15.20 కోట్ల నిధులతో చేపట్టనున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపాలిటీ ప్రజలు తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మరో రూ. 50కోట్లు నీటి కోసమే ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, మౌలిక వసతుల కల్పనకు రూ. 200కోట్లతో ప్రతిపాదనలు పూర్తి చేశామని త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమనరేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కమిషనర్ రామదుర్గారెడ్డి, పీసీసీ కార్యదర్శి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, ప్రసాద్ నా యక్, రాజారమేష్ యాదవ్, ఆంజనేయులు, సైదులు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నందికొండ సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం నందికొండ హిల్‌కాలనీలోని మొదటి వార్డులో రూ.44కోట్ల వ్యయంతో చేపట్టనున్న అమృత్ తాగునీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గతేడాది కాలంగా మోటార్లు చెడిపోతే ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తు తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, రాజాప్రసాద్, కౌన్సిలర్లు మంగ్తానాయక్, రామకృష్ణ, మాజీ ఎంపీపీ భగవాన్‌నాయక్, పాల్గొన్నారు.

న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ : పట్టణంలోని తాళ్లగడ్డ శివారులోని సర్వే నంబర్ 60, 61లలో ఇంటి స్థలాలను కొనుగోలు చేసిన తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు తాళ్లగడ్డ వాసులు శనివారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి తాము కొనుగోలు చేసిన స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కౌన్సిలర్ రమేష్, మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకుడు వెంకన్నల గౌరి, రమేష్, మల్లయ్య, జానిపాషా, పాల్గొన్నారు.